RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 262 పేజీలు - 08 సోమవారం 17 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# మాది సామాజిక న్యాయం

● వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు ● కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి ● ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం ● నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం ● పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం



**తొలి అక్షరం/వరంగల్, ఆగస్టు 16:** 'మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ్లలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో మిగతా2లో...



## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

● సతీసమేతంగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు..

● ఆనందంతో ఏడ్చేసిన బండ్ల గణేశ్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 16:** ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ మిగతా2లో...





## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు

**తొలి అక్షరం/అమరావతి ఆగస్టు 16:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగనున్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి

మిగతా2లో...

## రష్యాతో బలపడుతున్న సంబంధాలు

- పుతిన్‌కు ఉత్తర కొరియా అధినేత కిమ్ సందేశం



**తొలి అక్షరం/ప్యాంగ్యాంగ్ ఆగస్టు 16:** రష్యాతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లంగిపోయిన కారణంగా వలస పాలన నుంచి ఉత్తర కొరియా స్వాతంత్ర్యం పొందిన సంగతి తెలిసిందే. జపాన్ లంగుబాటుకు గుర్తుగా జరిగిన 81వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కిమ్‌కు అభినందనలు తెలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ఓ సందేశం పంపారు. దీనికి కిమ్ సమాధానం ఇస్తూ సోవియట్ సైనికులు జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు స్నేహబంధం ఏర్పడిందని, అది మరింత మిగతా2లో...



## 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 16:** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా2లో...



## ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

- తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కితాబు
- మహిళా సంఘాలతో సీఎం ముచ్చట..
- వాటర్ ప్లాంట్ ప్రారంభం
- పోరాటాల ఫలితమే ములుగు జిల్లా : మంత్రి దనసరి సీతక్క
- మేడారంలో ముఖ్యమంత్రి ముమ్మర పర్యటన

**తొలి అక్షరం/ములుగు, ఆగస్టు 16:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గిరిజన పూజారులు మిగతా2లో...

## నేడు సర్ ముసాయిదా విడుదల

- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 16:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 2,64,87,214 మంది మిగతా2లో...

## రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బండి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 16:** భారత్‌లో మంచి కాలేజీలే లేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించారు. కెటిఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల పాటు సరిపడా టీచర్లను నియమించలేదు? అని పదేళ్ల పాటు యూని వర్సిటీల్లో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? అని బండి ప్రశ్నించారు . స్కూళ్లు బాగాలేవని కొన్నాళ్ల క్రితం మాజీ సిఎం కెసిఆర్ మనవడు చెప్పాడని, కాలేజీలు బాగా లేదని ఇప్పుడు కెసిఆర్ మనవరాలు చెప్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 16:** దేశవ్యాప్త కులగణనపై కేంద్రం మోసం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తామే ఇది చేశామని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ పార్టీకి ఏమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనగననపై కేంద్రం విడుదల చేసిన ప్రశ్నావళిలో బిసిల ప్రస్తావన లేదని, జనగణన పత్రంలో 40 ప్రశ్నలలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన మాత్రమే ఉందని పొన్నం తెలియజేశారు. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసి ఒబిసిలకు న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ అప్పుడు ప్రకటన చేశారని, లెక్కల సేకరణకు వచ్చేసరికి విస్మరించారని పొన్నం విమర్శించారు. జనగణనపై కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ ను సవరించాలని, దేశంలో మిగతా2లో...

# మాది సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు. కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు. **సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందామని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దామన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్థం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదువులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. **కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?** కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు.**నిరుద్యోగులు రెచ్చిపోవ్వొదు** నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ట వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమాకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. **హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్టు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు.

# ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ సీఎంకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించి మొక్కులో భాగంగా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున చేయూత సామాజిక భద్రత పింఛన్ చెక్కులను సీఎం స్వయంగా అందజేశారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ములుగు వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో చేపట్టనున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2,145 రహదారులు (మొత్తం 7,448 కి.మీ) అభివృద్ధి చెందనున్నాయి. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పించేందుకు జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం కితాబు** ములుగు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించారు. "తెలంగాణ ఆడబిడ్డ" అయిన సీతక్క ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ఆమె పనితీరును సీఎం ప్రత్యేకంగా కొనియాడారు. **ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి గత పాలకులపై మంత్రి సీతక్క విమర్శలు** గత పాలకులు ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన పనులను మళ్లీ ముందుకు తీసుకువెళు_న్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని మంత్రి సీతక్క కోరారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చేసిన పోరాటాల ఫలితంగానే ములుగు జిల్లా ఏర్పాటయిందని సీతక్క గుర్తుచేశారు. నేడు అదే జిల్లాను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు

### వైమానిక దాడుల్లో 11 మంది మృతి

### హిజ్బుల్లా దాడులకు ప్రతీకారంగా దాడులు

### లెబనాన్‌కు అండగా ఉంటామన్న ఇరాన్



**తొలి అక్షరం/నబాటిహ్ , ఆగస్టు 16:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై భీకర వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. హిజ్బుల్లా జరిపిన దాడుల్లో తమ దేశానికి చెందిన ముగ్గురు సైనికులు గాయపడినట్టు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించిన లెబనాన్‌లోని నబాటిహ్ జిల్లాలో గల అన్సార్, డెయిర్ ఎజ్-జహ్రానీ ప్రాంతాలను ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున విరుచుకు పడ్డాయి. అన్సార్‌లో ఒక నివాస గృహంపై జరిపిన క్షిపణి దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అలాగే డెయిర్ ఎజ్-జహ్రానీలో జరిగిన మరో వైమానిక దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. లెబనాన్‌పై దాడులతో పాటు పౌరులు మృతి చెందిన విషయాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్రువీకరించింది. అయితే, హిజ్బుల్లానే ఉద్దేశపూర్వకంగా ఆ సైనిక శిబిరాల్లో పౌరులను ఉంచిందని ఐడీఎఫ్ ఆరోపించింది. మృతి చెందిన మహిళలు, పిల్లలు ఒక సీనియర్ హిజ్బుల్లా కమాండర్ కుటుంబ సభ్యులని ఇజ్రాయిల్ మీడియా పేర్కొంది.

# ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు.వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబాబు- నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

రానుండగా వైసీపీ పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్సీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

(మొదటి పేజీ తరువాయి)

బలపడి అన్ని రంగాలలో సహకారం కొనసాగుతోందని తెలిపారు. న్యాయం కోసం సాగించిన ఉమ్మడి పోరాట చరిత్రను, స్నేహబంధం యొక్క విలువైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోయిన ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విమోచన వార్షికోత్సవం సందర్భంగా సద్భావనా పర్యటన కోసం రష్యా నౌక 'పల్లాడా' ఉత్తర కొరియాలోని వాన్సాన్ ఓడరేవుకు చేరుకుంది. ఉత్తర కొరియా ప్రాంతీయ అధికారులు, రష్యా రాయబార కార్యాలయ సిబ్బంది ఆ నౌకకు స్వాగతం పలికారు. ఇదిలావుండగా శాంతియుత సహజీవనం కోసం ఉత్తర కొరియాతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ అభిప్రాయపడ్డారు.ఘర్షణల నివారణకు ఉభయ కొరియాల మధ్య రక్షణ చర్యలు అవసరమని సియోల్ విమోచనా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అన్నారు. అయితే లీ అభిప్రాయంతో ఉత్తర కొరియా ఏకీభవించలేదు. అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు తనను రెచ్చగొట్టేందుకు ఉద్దేశించినవేనని విమర్శించింది.

# 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదనీ, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవమని పేర్కొన్నారు. 2014 అక్టోబర్ 2న ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువిచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు సర్ ముసాయిదా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్దేశిత గడువు ఆగస్టు 10 వరకు ఎన్నికల సంఘానికి అందజేశారు. అందులో 2002 సర్‌తో మ్యాపింగ్ కాని 89.88 లక్షల మంది, పేరు, ఇంటి పేరు, ఇతర తేడాలతో పాటు సరైన పత్రాలు అందజేయని దాదాపు 50 లక్షల మంది ఓటర్లు కూడా ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు. నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 15 వరకు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, 19న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

బిసిల జనాభా ఎంత ఉందో తెలుసుకునే ప్రశ్నను ఉంచాలని సూచించారు. దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే న్యాయం జరుగుతుందని, బిసి అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించకపోవడం బాధాకరం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఏపీలో ఘోర ప్రమాదం..

### - కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు

**తొలి అక్షరం/అమరావతి : ఆగస్టు 16:** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది.ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్లుకలసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ), సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు.

ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.**మరో ఘటనలో ఇద్దరు ..** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేండ్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

# మల్కాజ్‌గిరిలో మందుబాబుల వేట

## - వారాంతపు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 193 మంది పట్టుబాటు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు.ఆగస్టు 9 నుంచి 15 వరకు మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 193 మంది పట్టుబడ్డారు.వీరిలో మొత్తం పురుషులే ఉండటం గమనార్హం.పట్టుబడిన వారిలో 161 మంది ద్విచక్ర వాహనదారులు,24 మంది కార్లు/ఫోర్ వీలర్లలో, 8 మంది ఆటో/త్రీ వీలర్లలో ప్రయాణిస్తున్న వారు ఉన్నారు.**ఆల్కహాల్ స్థాయిల్లోనూ తీవ్రత:** బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో 193 మందిలో 179 మందికి 36200 ఎంజీ, 11 మందికి 201300 ఎంజీ, మరో 3 మందికి 300 ఎంజీ కు పైగా ఆల్కహాల్ స్థాయిలు నమోదయ్యాయి.అధిక ఆల్కహాల్ స్థాయితో వాహనాలు నడిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.**ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు:**మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై ప్రాణనష్టం కలిగిస్తే




భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023లోని సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని మల్కాజ్‌గిరి ట్రాఫిక్-1 డీసీపీ కె.రాహుల్ రెడ్డి, ఐపిఎస్ ట్రాఫిక్-11 డీసీపీ వి శ్రీనివాసులు హెచ్చరించారు.ప్రాణం ఎంతో విలువైనది.సరదా కోసం మద్యం సేవించి వాహనం నడిపి మీ జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుకోవద్దు. మీ కుటుంబానికే కాదు, ఎదుటివారి కుటుంబాలకు కూడా విషాదం మిగల్చవద్దు. సేఫ్ డ్రైవింగ్‌నే ఎంచుకోండి,హ్యాపీ లైఫ్‌ను ఆస్వాదించండి.అని డీసీపీలు సూచించారు. **పాత డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 275 పరిష్కారం:** గత వారంలోనే పాత డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కోర్టుల ద్వారా 275 కేసులు పరిష్కరించబడ్డాయి.వీరిలో 3 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 34 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ, మరో 238 మందికి జరిమానాలు విధిస్తూ కోర్టులు ఆదేశాలు జారీ చేశాయి.మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణానికే కాదు.. ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదం అని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# గుర్రం శ్రీధర్ స్మారకంగా ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం







## గ్రామ ప్రజల విశేష స్పందన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్న ప్రజలు

**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 16:** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే సదుద్దేశంతో గుర్రం శ్రీధర్ స్మారకార్థం, ఆయన కుమారుడు గుర్రం వేణు సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు పొందారు.శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు, వైద్యుల సూచనలు, అవసరమైన ఆరోగ్య సేవలను అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు గ్రామస్తులు శిబిరానికి హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు."ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు ఆరోగ్యంపై అవగాహన ప్రతి కుటుంబం బాధ్యత" అనే సందేశంతో నిర్వహించిన ఈ శిబిరం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించింది. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన సమయంలో చికిత్స పొందవచ్చని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్, చేనేత కార్మికుల సంఘం చైర్మన్ పిల్లలమర్రి శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు ఎస్. కోడెం రాములు, గుర్రం రామచంద్రం, గుర్రం కృష్ణ, బుట్టి కృష్ణ, బత్తుల శంకర్, గుర్రం ప్రమోద్ కుమార్, నర్సింహ, వినోభా కుమార్, సత్యనారాయణ, విశ్వనాథం, గుర్రం శ్రీనివాస్, చప్పిడి సంజీవ్ రెడ్డి, బుట్టి బాలరాజు, పారా శ్యామ్, కతుల సాయి తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు.గుర్రం శ్రీధర్ స్మారకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ఆయన సేవాభావాన్ని, సమాజం పట్ల ఉన్న బాధ్యతను స్మరించుకునేలా నిలిచింది. ఆయన కుమారుడు గుర్రం వేణు ఈ సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు." ఆరోగ్యవంతమైన కుటుంబం ఆరోగ్యవంతమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన చిరుమర్తి

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 16:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించిన ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాతల సహకారంతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు పోష బోయిన మల్లేశం ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ భోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ నాయకులు మందడి సాగర్ రెడ్డి బద్దుల రమేష్ ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి రవ్వ నరసింహ మాంటి లింగస్వామి వరికుప్పల స్వామి చిన్నపాక శ్రీనివాసులు రాస వెంకటేశం యాదయ్య దశరథ శ్రీకాంత్ రమేష్ సాయి భాస్కర్ వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు

# మోత్కులగూడ పాఠశాలకు 20 కుర్చీలు అందజేత

- విద్యార్థుల సౌకర్యానికి జెట్ట మహేందర్ చేయూత



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు16:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్ట మహేందర్ సేవా కార్యక్రమానికి ముందుకొచ్చారు. నందిగామ మండలం మోత్కులగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తనవంతు సహకారంగా 20 కుర్చీలను అందజేశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తే చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని జెట్ట మహేందర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజలు, దాతలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని కోరారు. పాఠశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు భవిష్యత్‌లోనూ సహకరిస్తానని తెలిపారు. 20 కుర్చీలు అందించిన జెట్ట మహేందర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

# లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గాయకుడు ఉపేందర్ నాని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** ప్రముఖ గాయకుడు ఉపేందర్ నానికి లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు వ్యాఖ్యత,రచయిత రామకృష్ణ చంద్రమౌళి మా ఈసీ సభ్యులు మానిక్ రావు చేతుల మీదుగా ఆయనకు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సినీ,సంగీత ప్రముఖులు ఉపేందర్ నానికి అభినందనలు తెలిపారు.

# లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గాయకుడు రమేష్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** సంగీత రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖ గాయకుడు రమేష్‌ను ప్రతిష్ఠాత్మక లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరించింది. ఈ మేరకు ఆయనకు రికార్డు సర్టిఫికెట్‌ను ప్రముఖ వ్యాఖ్యత, రచయిత రామకృష్ణ చంద్రమౌళి తో పాటు మా ఈసీ సభ్యులు మానిక్ రావు చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. తన గాత్రంతో అలరిస్తున్న రమేష్ ఈ అరుదైన గుర్తింపు సాధించడం పట్ల పలువురు సినీ, సంగీత ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గాయకుడు డా. ఆలూరి విల్సన్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** ప్రముఖ గాయకుడు డా.ఆలూరి విల్సన్‌ను ప్రతిష్ఠాత్మక లియోనార్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం వరించింది. ఈ మేరకు ఆయనకు ప్రత్యేక అవార్డుతో పాటు రికార్డు సర్టిఫికెట్‌ను ప్రముఖ వ్యాఖ్యత, రచయిత రామకృష్ణ చంద్రమౌళి, మా ఈసీ సభ్యులు మానిక్ రావు చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. సంగీత రంగంలో డా. విల్సన్ అందిస్తున్న సేవలకు గానూ ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు సినీ, సంగీత ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఎంపీడీవో ఆఫీస్ ముందే చెత్త.. పట్టించుకునేవారేరీ?



**తొలి అక్షరం/ఏన్కూర్ ఆగస్టు 16:** ఏన్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. కాంప్లెక్స్ చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు, గతంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించిన అనంతరం వాటి కొమ్మలు, చెట్ల అవశేషాలను అక్కడే పడేసి వెళ్లిపోయారు. చెత్తాచెదారం, చెట్ల వ్యర్థాలు రోజురోజుకూ పేరుకుపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు, ప్రజలు రాకపోకలు సాగించే కార్యాలయం ఎదుటే ఈ పరిస్థితి నెలకొనడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తాచెదారం, చెట్ల అవశేషాలు, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడిగా ఊదరి రాకేష్ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 16:** చౌటుప్పల్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ, పట్టణ కమిటీల నిర్మాణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడిగా ఊదరి రాకేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల చందు, ప్రధాన కార్యదర్శిగా ఊదరి రాకేష్, కార్యదర్శిగా పుర్రు వంశీ, సాంస్కృతిక కార్యదర్శిగా బోదుల సాయి కుమార్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేసిందని, అనేక పోరాటాలు, త్యాగాల అనంతరం తమ లక్ష్యాన్ని సాధించామని అన్నారు. ఇకపై కూడా సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల లింగస్వామి, బోదుల స్వామి, బోదుల గణేష్, ఆరుట్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల పండుగ పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

- **నెక్కొండ మండల సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 16:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణశీ లో జరుగుతున్న టువంటి గ్రామ పోచమ్మ తల్లి బోనాల పండుగ ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, సహకార సంఘ అధ్యక్షులు చల్లా శ్రీపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకన్న,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ సొసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు ఇదునూరి శివాజీ మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల వెంకట రెడ్డి ముప్వా వెంకటేష్ రెడ్డి వార్డ్ సభ్యులు దేవానబోయిన విజేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూర్గు నరేష్ గౌడ్ తాళ్లపెల్లి భాస్కర్ వనం యాకంతం రామరాపు రాము కొత్తకొండ గణేష్ గడ్డం ఆనందం గంధం రాజు సంగని వెంకన్న వడ్డే సంతోష్ పొట్లపెల్లి వీరస్వామి,రామారాపు విజేందర్ మాజీ ఎంపీటీసీ ఇదునూరి ప్రభాకర్ గంధం సుధాకర్ బాల్నే ప్రశాంత్,లైశెట్టి వినయ్ రజక సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ పనులు ఎప్పుడు పూర్తవుతాయి?

**ఫ్లైఓవర్ పనులతో నరకయాతన.. నిత్యం ట్రాఫిక్ జామ్‌తో అవస్థలు**

**రోడ్లు ఇరుకైనా చలాన్లు తప్పవా?.. ట్రాఫిక్ పోలీసుల తీరుపై వాహనదారుల ఆగ్రహం**



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగస్టు 16:** చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకూ ట్రాఫిక్ జామ్ పెరుగుతుండటంతో రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫ్లైఓవర్ నిర్మాణ పనులతో రోడ్లు ఇరుకుగా మారి వాహనాలు ముందుకు కదలడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కనీస ట్రాఫిక్ సౌకర్యాలు కల్పించకుండా వాహనదారులను ఆపి చలాన్లు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు వలిగొండ రోడ్డు పరిస్థితి కూడా దారుణంగా మారిందని, రహదారి సమస్యలను పరిష్కరించడంలో NHAI అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహనదారులు మండిపడుతున్నారు.ఫ్లైఓవర్ పనులను వెంటనే వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ**

**మండల ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు-16:** గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు సమర్పించే ప్రజల సౌకర్యార్థం ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశ్యంతో నేటి నుండి (ఆగస్టు 17వ తేదీ నుంచి) ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణితో పాటు, ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలోని ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే ప్రజావాణి ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్ పుట్టినరోజు వేడుకలు

**- నిర్వహించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్.**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యువ న్యాయవాది నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్ పుట్టినరోజు వేడుకలను నెక్కొండ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ ప్రజా జ్యోతి పత్రిక విలేఖరి జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బోళ్ల రంజిత్ యాదవ్, తమ్మిశెట్టి సాంబయ్య చంద్రగోండ ఉపసర్పంచ్ బుద్దె సంపత్, యాలాద్రి వంగరాజు ప్రశాంత్ గట్ల వరుణ్ రేవంత్ అనిల్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

**యువతతోనే సమాజ మార్పు:**

**సిపిఐ నేత బాగం**

**చింతల వినయ్ నేతృత్వంలో**

**వందలాది మంది సిపిఐలో చేరిక**

**పార్టీ జెండా కప్పి సాదరంగా**

**ఆహ్వానించిన నేతలు**





**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు-16:** దేశ జనాభాలో సగ భాగానికి పైగా కలిగిన యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సిపిఐ జాతీయ -సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి రంగాలలో నిర్లక్ష్యం -వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం చింతల వినయ్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు సిపిఐలో చేరారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ -సందర్భంగా ఖానాపురం హవేలీ సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ముఖ్యంగా ఉపాధి కల్పన రంగాలపై వివక్ష ప్రదర్శిస్తున్నారన్నారు. -నైపుణ్యత కలిగిన యువతకు సైతం ఉపాధి దొరకడం లేదని నైపుణ్యత లేని వారు ఏదో ఒక రకంగా ఉపాధి పొందెందుకు ప్రయత్నిస్తుంటే పాలకులు రకరకాల చట్టాలతో బతక లేని పరిస్థితిని సృష్టిస్తున్నారని హేమంతరావు తెలిపారు. మోడీ -అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా యావత్ ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టి -దేశాన్ని ప్రైవేటీకరణ వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. తనకు ఎదురు లేదనుకుంటున్న మోడీని ఈ దేశ -యువశక్తి మెడలు వంచిందని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన పోరాటంతో మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని ఆయన తెలిపారు. రాజకీయాల్లో అవినీతిపై యువత భగ్గుమంటున్న సమయంలో యువతకు -మద్దతుగా నిలుస్తూ యువజన పోరాటాల్లో పాలుపంచుకున్న సిపిఐలో యువకులు చేరడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని హేమంతరావు తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ -భృతి, ఉద్యోగాల కల్పన విషయంలో ఆడిన మాట తప్పిందని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక డిక్లరేషన్లు ఇచ్చిందని ఏ డిక్లరేషన్ను అమలు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన అనేక పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్న సిపిఐ ఇటీవల జన చైతన్య యాత్రలు నిర్వహించి ప్రజా ఉద్యమాలకు నూతన జవసత్వాలను తీసుకు వచ్చిందన్నారు. చింతల వినయ్ సహా పార్టీలో చేరిన -వారందరిని సిపిఐ సగర్వంగా ఆహ్వానిస్తుందని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు ప్రసంగించగా ఆహుతులను హవేలీ సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల -మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాపనేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్, విజయ్, రాకేష్, పవన్, రాజు, కిషోర్,కిరణ్, రంజిత్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి ఆహ్వానించారు.

# శుభం కన్వెన్షన్ లో నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 16:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు కూడికల సుధీర్ కుమార్ -శ్రవంతి వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆ శీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సహకార సంఘ అధ్యక్షులు చల్లా శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అన్వర్ మంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ తాటిపత్రి అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి నాట్లకు ఊపొచ్చింది.. వర్షంతో రైతుల్లో ఆనందం

**తొలి అక్షరం/ఏన్కూర్ ఆగస్టు 16:**



ఏన్కూర్ మండలంలో మిర్చి నాట్లు జోరందుకున్నాయి. శనివారం రాత్రి కురిసిన వర్షంతో పొలాల్లో తేమ ఏర్పడటంతో నాట్లకు భూములు అనుకూలంగా మారాయి. దీంతో శ్రీరామగిరితో పాటు పలు గ్రామాల్లో రైతులు నాట్ల పనులను వేగవంతం చేశారు. సకాలంలో వర్షం కురవడంతో మిర్చి సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాసేవలో మరింత దూకుడు.. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు!

### - వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్‌కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 16:** చౌటుప్పల్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, చౌటుప్పల్ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో మరింత ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి కోసం పనిచేస్తానని వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తెలిపారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నాయకత్వంలో చౌటుప్పల్ మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని, ప్రజల ఆశలుఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే తమ లక్ష్యమని గోశిక వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# లాల్‌సింగ్ తండాలో తీరిన విద్యుత్ కష్టాలు

- 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యుత్ సమస్యకు చెక్
- ఎమ్మెల్యే చొరవతో లాల్‌సింగ్ తండాకు విద్యుత్ వెలుగులు: సర్పంచ్ చెందు నాయక్
- తక్కువ వోల్టేజ్‌కు పరిష్కారం.. తండావాసులకు ఊరట





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు16:** ఫరూక్‌నగర్ మండలంలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ పరిధి లాల్‌సింగ్ తండాలో కొంతకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజ్‌తో తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సర్పంచ్ చందు నాయక్ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో తండాలో 25 కేవీఏ సామర్థ్యం గల సింగిల్‌ఫేజ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు 10 విద్యుత్ స్తంభాలు, అవసరమైన వైర్లను ఏర్పాటు చేశారు. దీంతో తండాలో తరచూ ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గడంతో ప్రజలకు ఊరట లభించింది. విద్యుత్ సరఫరా సక్రమంగా అందడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సర్పంచ్ చందు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో తండాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ తండాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతయ్య శ్రీలత, మాజీ సర్పంచ్ భీమ్లా నాయక్, బోజ్యా, వార్డు సభ్యులు రాజు, నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వెలిజర్ల సర్పంచ్ బాబు నాయక్‌కు ఎమ్మెల్యే శంకర్ జన్మదిన శుభాకాంక్షలు

### బాబు నాయక్‌కు శాలువా కప్పి అభినందించిన ఎమ్మెల్యే శంకర్

### ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: ఎమ్మెల్యే శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 16:** ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ సర్పంచ్ రాత్లావత్ బాబు నాయక్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాబు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బాబు నాయక్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, జాంగారి రవి, జాంగారి జంగయ్య, బుడ్డ నర్సింహులు, సర్పంచ్ గుబ్రు నాయక్, భాస్కర్ నాయక్, సాజిద్, నాని, సీతారాం, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొని బాబు నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణ చేయూత అందజేసిన సర్పంచ్ కృష్ణవేణి

### - ఆడపిల్ల వివాహానికి రూ.5,016 ఆర్థిక సాయం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు16:** ఫరూక్‌నగర్ మండలంలోని గిరాయిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాగర్లగడ్డ తండాలో అంగోత్ చంద్రీదశరథ్ దంపతుల కుమార్తె సంధ్య వివాహ వేడుకల్లో సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే 'కళ్యాణ చేయూత' కార్యక్రమం ద్వారా రూ.5,016ను అందజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లల వివాహాలకు తమవంతు సహకారం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, మౌనిక రమేష్, పవన్‌కుమార్, సరిత నరేష్‌బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, సీనియర్ నాయకులు బాలు, మంగులాల్, డాక్టర్ రవి, పరమేశ్, జగన్, నరేష్‌తో పాటు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కిషన్‌నగర్‌లో ఎస్సీ సామాజిక మూడు కమిటీల ఏర్పాటు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు16:** కిషన్‌నగర్ గ్రామంలోని ఎస్సీ సామాజిక యువత, పెద్దలు సమావేశమై మూడు కమిటీలను ఎన్నుకున్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ, పాండురంగ దేవస్థానం కమిటీ, అంబేద్కర్, జగజీవన్‌రామ్ విగ్రహాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 నుంచి 80 మంది పాల్గొన్నారు. కమిటీల ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని నిర్ణయించారు. జోగు మల్లేష్, విట్యాల పాండు, విట్యాల రవీందర్, విట్యాల నరసింహులు, హేమాజిపురం చెన్నయ్య, బొబ్బిలిగామ పాండు, జోగు శివరాములు, ఇటిక్యాల అర్జున్, జోగు శ్రీశైలం, నల్ల మహేందర్, నాగభూషణ్, పామేనా లింగం, కప్పెర అనిల్, పామేనా ప్రవీణ్, వన్నాడ నరేష్, చిలకమర్రి ప్రవీణ్, గణపురం సాయి, ఆగిరాల రాజు, బొబ్బిలిగామ శ్రీశైలం, రమేష్, సట్లపల్లి భరత్, మాదాపురం భరత్, తాతల శ్రీకాంత్, ఆగిరాల సాయి, ఆగిరాల శివ, కొందుర్గు ఉదయ్, మాదాపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు తహశీల్దార్ నాగయ్యకు ప్రశంసా పత్రం

- రెవెన్యూ సేవల్లో ప్రతిభ.. తహశీల్దార్ నాగయ్యకు ప్రశంస
- ప్రజాసేవకు గుర్తింపు.. తహశీల్దార్ నాగయ్యకు సన్మానం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు16:** ప్రభుత్వ విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ నాగయ్య ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తూ, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నందుకు నాగయ్యను మంత్రి, కలెక్టర్ అభినందించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని వారు సూచించారు. తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేయడం పట్ల తహశీల్దార్ నాగయ్య సంతోషం వ్యక్తం చేశారు.

# ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్




**తొలి అక్షరం/రామన్నపేట, ఆగష్టు 16:** రామన్నపేట సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాత్రికేయ రంగంలో విశేష కృషిచేసి జర్నలిస్టుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ఇబ్రహీం అని కొనియాడారు. ఆయన మృతి పట్ల దుర్బంధు వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశ్వర్, గౌరవ సలహాదారులు భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, సభ్యులు లవణం చంద్రశేఖర్, జీనుకల శ్రీను, లవణం ఉపేందర్, బత్తుల గణేష్, నోముల శంకర్, కైరంకొండ సంతోష్, సంగిశెట్టి పాండు, వీరమళ్ళ రమేష్ వివిధ పార్టీల నాయకులు కూనూరి సాయికుమార్, నకిరేకంటి మొగులయ్య, పోచబోయిన మల్లేశం, బందెల రాములు, సాల్వేర్ అశోక్, ఎండి. జమీరుద్దీన్, ఎండి అక్రమ్, మొటే రమేష్, బొడ్డు సురేందర్, కందుల హన్మంతు, బొడ్డుపల్లి లింగయ్య, ఇన్నాయత్ బైగ్, పల్లపు రవి, దావునూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 16:** రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన సింగం మల్లేష్ కుమారుని వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు మిర్యాల మల్లేశం సింగం రోశయ్య ఆవుల శ్రీధర్ చొప్పరి ఎల్లయ్య మందడి నర్సిరెడ్డి ఈతాకుల రాజు ఎర్రబోయిన గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఉదయాన్నే మొబైల్ చెక్ చేసుకునే అలవాటుందా? - నిద్ర లేవగానే తొలి 10 నిమిషాలు కీలకం!




ఉదయం నిద్ర లేవగానే తెలియకుండానే ఫోన్ వైపు చెయ్యి చాచడం ఈ రోజుల్లో అందరికీ ఒక అలవాటుగా మారిపోయింది. కేవలం అలారమ్ ఆపడం కోసమే ఫోన్ చేతిలోకి తీసుకున్నప్పటికీ! ఆ తర్వాత తెలియకుండానే సోషల్ మీడియా స్క్రోలింగ్‌లో మునిగిపోతున్నాం. దీనివల్ల అసలు రోజే ప్రారంభం కాకముందే, మనస్సు రకరకాల ఆలోచనలతో నిండిపోయి తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఫోన్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, మన రోజు ఒక నెగెటివ్ ఆలోచనలు, బలహీనమైన మానసిక స్థితితో ప్రారంభమవుతోందట.మంచం దిగకముందే ఫోన్ చూడటం వల్ల మన మానసిక శక్తి తగ్గిపోతుందట. అంతేకాదు, ఆ రోజంతా మనం ఏ పని సరిగ్గా చేయలేమని పేర్కొంది. మనం నిద్రలేవగానే ఒక్కసారిగా వచ్చే సందేశాలు, ఈ మెయిల్?లు, సోషల్ మీడియా అప్?డేట్?లను చూడటం వల్ల శరీరంలో 'కార్టిసాల్' స్థాయిలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. మరి, ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? ఈ అలవాటును మార్చుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!సాధారణంగా నిద్రలేవగానే ఫోన్ చూస్తూ గడపడం వల్ల ఉదయాన్నే కంగారు, ఆందోళన, అనవసరమైన ఆలోచనలు వస్తాయంటున్నారు నిపుణులు. ఈ అలవాటుకు బదులుగా ఉదయపు దినచర్యను మార్చుకోవడం మంచిదట. ఫోన్? చూసే ముందు నీళ్లు తాగడం, బాడీ స్ట్రెచింగ్?, ఆ రోజు పనులను ప్రణాళిక బద్ధంగా చేసుకోవడం వంటి వాటి కోసం ప్రతిరోజూ ఉదయం కేవలం 20 నిమిషాలు కేటాయిస్తే సరిపోతుందని పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల కొన్ని వారాల్లోనే మానసికంగా ప్రశాంతత లభిస్తుందట. పనులు క్రమబద్ధంగా సాగుతాయట. అంతేకాదు, పదే పదే ఫోన్ చూడాలనే కోరిక క్రమంగా తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. చర్మం మెరవాలంటే ఇలా చేస్తే మంచిదంటున్న నిపుణులు!మంచినీరు తాగడం : ఉదయాన్నే ఒక గ్లాసు నీరు తాగడం వల్ల రాత్రంతా శరీరంలో తగ్గిన నీటి శాతం మళ్లీ సమకూరుతుందంటున్నారు నిపుణులు. ఇది మీ రోజును ఒక ఆరోగ్యకరమైన అలవాటుతో ప్రారంభించేలా చేస్తుందట.సూర్యరశ్మి తగలడం : ఉదయం పూట 5 నుంచి 10 నిమిషాల పాపనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా చేసుకోవడానికి సహాయపడు తుందని పేర్కొంటున్నారు.డే ప్లాన్ : ప్రతిరోజూ ఉదయాన్నే కృతజ్ఞత కలిగి డటం వల్ల శరీర జీవ గడియారం (సిర్కాడియన్ రిథమ్) మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ఇది ఎచురుకుదనాన్ని పెంచడమే కాకుండా, రాత్రి పూట మంచి నిద్ర పట్టేలా చేస్తుందట. శారీరక శ్రమ : ఉదయాన్నే శరీరాన్ని సాగదీయడం, యోగా చేయడం లేదా కాసేపు నడవడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఉదయం పూట శరీరం పట్టివేసినట్లు ఉండే సమస్యను తగ్గించడమే కాకుండఫోన్ చూస్తూ గడపడం వల్ల ఉదయాన్నేా, మనస్సుకు ఆనందాన్ని ఇచ్చే 'న్యూరోట్రాన్స్మిటర్ల' ఉత్పత్తిని పెంచుతుందని అంటున్నారు.ధ్యానం లేదా లోతైన శ్వాస : రోజుకు కేవలం 5 నిమిషాల పాటు ప్రశాంతంగా ధ్యానం చేయడం లేదా లోతుగా శ్వాస తీసుకోవడం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నా రు. ఇది రోజంతా కంగారు పడకుండా, పనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా చేసుకోవడానికి సహాయపడు తుందని పేర్కొంటున్నారు.డే ప్లాన్ : ప్రతిరోజూ ఉదయాన్నే కృతజ్ఞత కలిగి ఉన్న మూడు విషయాలను లేదా ఆ రోజు చేయాల్సిన మూడు ముఖ్యమైన పనులను డైరీలో రాసుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది మిమ్మల్ని అనవసరంగా ఫోన్ స్క్రోలింగ్ చేయక ండా ఆపడమే కాకుండా, నిర్దిష్టమైన లక్ష్యాలపై దృష్టి పెట్టేలా చేస్తుందని తెలియజేస్తున్నారు.టీ లేదా కాఫీని ఆస్వాదించడం : ఉదయాన్నే తాగే టీ లేదా కాఫీని ఎలాంటి హడావిడి లేకుండా పూర్తిగా ఆస్వాదిస్తూ తాగడం, పక్షుల కిలకిలరావాలను వినడం లేదా మీ అంతరంగాన్ని మీరు గమనించుకోవడం వంటివి ప్రస్తుత క్షణంలో ప్రశాంతంగా జీవించే స్పృహను పెంచుతాయట.ఉదయం లేవగానే ఫోన్ చూసే అలవాటును మార్చుకోవడానికి బెడ్‌రూమ్‌లో సాధారణ అలారం గడియారాన్ని ఉపయోగించడం లేదా ఫోన్‌ను అందుబాటులో లేని చోట ఉంచరోజంతా కంగారు పడకుండా, పనులను తొందరపాటు లేకుండా ప్రణాళి కాబద్ధంగా డం వంటి ఆచరణాత్మక చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. ఈ అలవాటు ఉదయం నిద్ర లేచిన వెంటనే చేసే మొదటి పని ఫోన్ చూడటం కాకూడదని హెచ్చరిస్తోందట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!

కశ్యప మహర్షి వంశవృక్షం తెలిస్తే ఆశ్చర్యపోతారు– దేవతలు, దైత్యులు, నాగులు, పక్షులు, జంతువులు ఆయన వంశమేనా?

సప్తర్షుల్లో ఒకరైన కశ్యప మహర్షి హిందూ పురాణాల్లో అత్యంత విశిష్టమైన ప్రజాపతిగా ప్రసిద్ధి చెందారు. దేవతలు, దైత్యులు, నాగులు, గరుత్మంతుడు, పక్షులు, జంతువులు తదితర అనేక జీవజాతులు ఆయన వంశంతో ముడిపడి ఉన్నాయని పురాణాలు వివరిస్తాయి. శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం సందర్భంగా జరుపుకునే కశ్యప మహర్షి జయంతి నేపథ్యంలో ఆయన జననం, వివాహాలు, వంశవృక్షం, కాశ్మీర్‌తో ముడిపడిన కథనాలు, వైఖానస సంప్రదాయంలో ఆయన ప్రాధాన్యం వంటి ఆసక్తికర విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.కశ్యప మహర్షి జయంతి ఎప్పుడు?తెలుగు పంచాంగం ప్రకారం, ప్రాచీన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం రోజు కశ్యప మహర్షి జయంతి జరుపుకుంటారు. ఈ ఏడాది ఆగస్టు 16, ఆదివారం శ్రావణ శుద్ధ చవితి, హస్త నక్షత్రం ఉన్నాయి కాబట్టి ఈ రోజునే కశ్యప మహర్షి జయంతి జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కశ్యప మహర్షి జననం మొదలుకొని ఆయన జీవితంలోని ముఖ్య విశేషాలు తెలుసుకుందాం.




కశ్యప మహర్షి జనన విశేషాలు

సృష్టికర్త బ్రహ్మ దేవుని కుమారుడైన మరీచి మహర్షికి, కర్దమ ప్రజాపతి కుమార్తె అయిన కళకూ జన్మించిన వారే కశ్యపుడు. సంస్కృతంలో 'కశ్యపం' అనగా తాబేలు, కూర్మం అని అర్థం. సృష్టి సమయంలో ఈయన కూర్మ రూపం ధరించడం వల్ల ఆయనకు ఈ పేరు వచ్చింది. వివాహంబ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించడం కోసం తన మానస పుత్రునిగా మరీచి మహర్షిని సృష్టిస్తాడు. మరీచి మహర్షికి, కర్దమ ప్రజాపతి కుమార్తె అయిన కళకూ జన్మించిన వారే కశ్యపుడు. కశ్యప మహర్షి బ్రహ్మదేవుని ఆదేశం మేరకు సృష్టిని విస్తరించే ప్రయత్నంలో భాగంగా దక్ష ప్రజాపతి సంతానమైన 13 మంది కన్యలను వివాహం చేసుకుంటాడు. వారి పేర్లు దితి, అదితి, వినత, కద్రువ, సురస, అరిష్ట, ఇల, ధనువు, సురభి, చేల, తామ్ర, వశ, ముని మొదలైనవారు. వీరు కాకుండా మరి కొంతమంది భార్యలు కూడా ఉన్నట్లు పురాణాలు చెడుబుతున్నాయి.

కశ్యపుని వంశవృక్షం

సృష్టిని విస్తరించే క్రమంలో భాగంగా కశ్యప మహర్షికి దితి ద్వారా హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు మొదలైన దైత్యులు అంటే రాక్షసులు జన్మించగా, అదితి ద్వారా ఇంద్రుడు మొదలైన దేవతలు, ద్వాదశ ఆదిత్యులు జన్మిస్తారు. కశ్యప మహర్షికి అదితి ద్వారా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు వామనావతారంలో జనించినట్లుగా భాగవతాది గ్రంథాలు తెలుపుతున్నాయి. వినత ద్వారా గరుత్మంతుడు, అరుణుడు జన్మించగా, కద్రువ ద్వారా నాగులు జన్మించాయి. కశ్యపుని ఇతర భార్యలైన దనువు, కాలా, ముని మొదలైన వారి ద్వారా దానవులు, అప్సరసలు, గంధర్వులు జన్మించారు. ఈ విధంగా కశ్యప మహర్షి సంతానాన్ని వృద్ధి చేసి కశ్యప ప్రజాపతిగా ప్రసిద్ధి చెందాడు.


సమస్త సృష్టికి కారణభూతుడు

సృష్టి అంటే కేవలం మానవులు మాత్రమే కాదు, పశుపక్ష్యాదులు, ఇతర ప్రాణులు కూడా సృష్టిలో భాగమే! కశ్యప మహర్షి మానవ సంబంధిత సంతానంతో పాటు అనేక ఇతర ప్రాణుల సృష్టికి కూడా కారణభూతుడయ్యాడు. ఈ క్రమంలో కశ్యప మహర్షికి తన భార్యలలో ఒకరైన 'తిమి' వలన జలచరాలు, సరమ వల్ల భయంకరమైన జంతువులు, సురభి వల్ల గోవులు, గేదెలు, తదితర గిట్టలు పగిలిన జంతువులు, తమ్ర వల్ల డేగలు, గద్దలు, తదితర పెద్ద పక్షులు, ముని వల్ల దేవతలు, అప్సరసలు, క్రోధా వసు వల్ల సర్పాలు, దోమలు, తదితర కీటకాలు, ఇళ వల్ల చెట్టు, పాకుడు తీగలు, సురస వల్ల చెడు ఆత్మలు, అరిష్ట వల్ల గుర్రాల వంటి గిట్టలు పగలని జంతువులు, విశ్వ వల్ల యక్షులు జన్మించారని మత్స్యపురాణంలో వివరించి ఉంది. అలాగే కిన్నెరలు, గంధర్వులు కూడా అరిష్ట వల్లనే జన్మించారని కొన్ని గ్రంథాలు చెబుతున్నాయి. ఇవి కూడా కశ్యపుని సంతానమే!

వీరు కాకుండా అనసూయ వల్ల తీవ్రమైన వ్యాధులు, సింహిక వల్ల గ్రహాలు, క్రోధ వల్ల పిశాచాలు, రాక్షసులు జన్మించారనీ ఉంది. అలాగే, మత్స్య పురాణం ప్రకారమే, కశ్యపునికీ తమ్రకూ సుఖి, సేని, భాసి, గృధి, సుచి, సుగ్రీవి అనే ఆరుగురు కుమార్తెలు జన్మించారు. వీరు కూడా సృష్టిని వృద్ధి చేయడంలో సహకరించారు. సుఖి చిలుకలు, గుడ్లగూబలకు జన్మనివ్వగా, సేని గద్దలకు, గృధి రాబందులు, పావురాలకు, సుచి హంసలు, కొంగలు, బాతులకు, సుగ్రీవి గొర్రెలు, గుర్రాలు, మేకలు, ఒంటెల వంటి వాటికి జన్మను ఇచ్చాయి.

కశ్యప గోత్రంహిందూ బ్రాహ్మణ కుటుంబాల్లో కశ్యప గోత్రం ఈ మహర్షి వల్లనే వచ్చిందని అంటారు.భూమండలాన్ని దానంగా స్వీకరించిన మహర్షిపూర్వం పరశురాముడు క్షత్రియ వంశాన్ని నాశనం చేసినప్పుడు ఆ పాపపరిహారం కోసం అశ్వమేధ యాగాన్ని చేస్తాడు. యజ్ఞం పరిపూర్ణం కోసం పరశురాముడు కశ్యప మహర్షిని పిలిచి ఈ భూమండలాన్ని మొత్తం దానం చేస్తాడు. కశ్యపమహర్షి దానంగా పుచ్చుకున్న భూమండలాన్ని మొత్తం రాజులకు ఇచ్చి తపస్సు చేసుకోవడానికి హిమాలయాలకు వెళ్లిపోతాడు. ఆనాటి నుంచి భూదేవిని 'కాశ్యపి' అని పిలిచేవారు.తిరుమలలో కశ్యప జయంతి ఉత్సవాలుప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ చవితి హస్త నక్షత్రం కలిసి వచ్చిన రోజు జరుపుకునే కశ్యప జయంతిని తిరుమలలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కశ్యప మహర్షికి భక్తి శ్రద్ధలతో నీరాజనాలు సమర్పిస్తారు. కాశ్యప జయంతి రోజు కశ్యప మహర్షి వంశవృక్షాన్ని చదివినా, స్మరించినా వంశాభివృద్ధి కలుగుతుందని, సంతాన యోగం కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. ఈ కాశ్యప జయంతి రోజు మనం కూడా కాశ్యప మహర్షిని స్మరిద్దాం, సకల చరాచర సృష్టికి కారణభూతుడైన కాశ్యప మహర్షికి నివాళులు అర్పిద్దాం.శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ప్రెగ్నెన్సీలో స్వీట్స్ తినొచ్చా? - నిపుణుల సమాధానం ఇదే!




ప్రెగ్నెన్సీ టైంలో హార్మోన్లలో ఎన్నో రకాల మార్పులు వస్తుంటాయి. ఇవి శారీరకంగా, మానసికంగా పలు రకాల ప్రభావాలను చూపుతుంటాయి. అందుకే, కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలను తినాలనే కోరిక విపరీతంగా పెరుగుతుంది. దీనినే సాధారణంగా "ప్రెగ్నెన్సీ క్రేవింగ్స్" అని పిలుస్తారు. ఈ క్రేవింగ్స్‌లో అన్నిటికంటే ముఖ్యంగా స్వీట్స్, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు తినాలనే కోరిక ఎక్కువగా అనిపిస్తుందట. అయితే, కొందరు మహిళలకు గర్భధారణ మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. అది పుట్టబోయే బిడ్డకూ సంక్రమించే ప్రమాదం కూడా ఉండొచ్చట. మరి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రెగ్నెన్సీ టైంలో స్వీట్స్ తినొచ్చా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!చాలా మంది గర్భిణులలో చక్కెర స్థాయిలు ఐదో నెల నుంచి పెరుగుతాయట. కొంతమందికి మొదటి నెల నుంచే మొదలైతే.. ఇంకొందరికి ఏడు, ఎనిమిది నెలల్లో పెరుగుతాయంటున్నారు ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్ జానకీ శ్రీనాథ్. ఈ చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని పలు అధ్యస్వీట్స్ ప్రమాదకరమా? : మనకు రోజుకి 20 గ్రా. చక్కెర అవసరమంటున్నారు డాక్టర్ జానకీ శ్రీనాథ్. అది కూడా చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. అయితే, కొంతమంది గర్భిణులు మాత్రం రోజూ స్వీట్స్ ఎక్కువగా తింటూ ఉంటారట. చాలా స్వీట్స్ తయారీలో పాలు, పంచదార, నెయ్యి, నూనెలు, పిండి పదార్థాలు లాంటి వాడుతుంటారని వివరిస్తున్నారు. కొన్ని రకాల స్వీట్స్?ను పాకం పడతారు. వీటివల్ల శరీరంలో కేలరీలు పెరుగుతాయంటున్నారు. దీంతో బరువు పెరిగి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా అధికమవుతాయని చెబుతున్నారు. దీని ప్రభావం శిశువు ఎదుగుదలపైనా పడుతుందట. కాబట్టి, ఇప్పుడు ఏం తినాలి, ఎంత తినాలి అనేది వారి ఎత్తు, బరువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.మోకాలి నొప్పులా? - ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు!

డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా? : గర్భధారణ సమయంలో ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జానకీ శ్రీనాథ్ సూచిస్తున్నారు. తీపి తక్కువ ఉండే స్వీట్స్ అప్పుడప్పుడు తింటే పర్వాలేదని చెబుతున్నారు. కానీ, ఒకేసారి ఎక్కువ మొత్తంగా తినొద్దని సలహా ఇస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఒక్కోసారి తల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లోని హెచ్చుతగ్గుల వల్ల ఉమ్మనీరు ఎక్కువై నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. అంతేకాదు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందట. భవిష్యత్తులో తల్లీబిడ్డలకు మధుమేహం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నెలల నిండే కొద్ది తీపి పదార్థాలు తగ్గించి పోషకాహారం తీసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, బ్రౌన్ షుగర్, రెడీ టూ యూజ్ షుగర్ సిరప్, బెల్లం వంటివి కూడా ఈ సమయంలో తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని వివరిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# తెలుగు రాష్ట్రాల్లో అరుదైన బగళాముఖీ ఆలయం- శివలింగాన్ని ధరించిన అమ్మవారి విశ్వరూపం!



శ్రీవిద్యా ఉపాసనలో అమ్మవారి దశమహావిద్యలలో ఒకటైన స్వరూపం బగళాముఖీ స్వరూపం. బగళాముఖీ ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో చాలా అరుదు. ఈ అమ్మవారి స్వరూపం కూడా విభిన్నంగా ఉంటుంది. కోరినంత మాత్రాన్నే వరాలు ప్రసాదించే బగళాముఖీ అమ్మవారికి తెలుగు రాష్ట్రంలో ఒకే ఒక చోట ఆలయం ఉంది. ఈ ఆలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

ఆలయాల ఆవాసంభారతదేశంలో చాలా గొప్ప దేవాలయాలున్నాయి. అతి ప్రాచీన ఆలయాల నిర్మాణం వెనుక అద్భుతమైన కథలు కూడా ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణం ఒక ఎత్తైతే నిర్మాణానికి దారితీసిన సంఘటనలు మరింత అద్భుతంగా ఉంటాయి. అలాంటి వాటిల్లో బగళాముఖీ ఆలయం ఒకటి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లకు 17 కిలోమీటర్ల దూరంలో బాపట్ల రేపల్లె రహదారిపై మార్గమధ్యంలో వెలసిన ఈ బగళాముఖీ దేవాలయం అత్యంత అరుదైన ఆలయం.

ఆలయ చరిత్రపూర్వం ఈ ప్రాంతానికి చెందిన చందవోలును పరిపాలించిన చోళరాజుల్లో ఒకరు శివాలయాన్ని నిర్మించడానికి బండ్ల నిండుగా రాళ్లను తెప్పించాడు. అయితే ఆ బండ్లు ఊరి లోపలకు రాకుండా ఊరి బయటనే నిలిచి పోయాయి. ఎవరు ఎంత ప్రయత్నించినా బండికి కట్టిన ఎడ్లు ముందుకు కదలలేదు. అప్పుడు రాజు ఊరిలోని పండితులను సంప్రదించగా కొందరు దైవజ్ఞులు రాజుతో గ్రామానికి రక్షగా ఉన్న ఓ అద్భుత శక్తి మహత్యం వల్ల బండ్లు ఊరి లోపలకు రాలేక పోతున్నాయని వివరించారు.

తవ్వకాల్లో బయటపడ్డ అమ్మవారి విగ్రహం అప్పుడు రాజు అక్కడ తవ్వించగా జగన్మాత విగ్రహం బయట పడింది. ఆశ్చర్యపోయిన రాజు ముందుగా అమ్మవారికి ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయం పైనే శివాలయాన్ని నిర్మించాడు. అమ్మవారి విగ్రహాన్ని వెలికి తీసేందుకు తవ్విన కందకంలో నీరు సమృద్ధిగా ఊరగా, రాజు దానిని వెడల్పు చేసి అక్కడ ఒక బావిని నిర్మించి, కట్ట కట్టించాడు.

బండ్లమ్మగా పేరు!బండ్లు నిలిచిపోగా లభించిన అమ్మవారు కాబట్టి ఈ అమ్మవారిని 'బండ్లమ్మ' అని, అమ్మవారి విగ్రహం లభించిన బావిని 'బండ్ల బావి' అని పిలవసాగారు.బండ్లమ్మే బగళాముఖీ అమ్మవారు!ఈ విధంగా తవ్వకాల్లో బయటపడి పూజలందుకునే బండ్లమ్మ విగ్రహం దశమహావిద్యలలో ఒకటైన బగళాముఖీ అమ్మవారి స్వరూపం. ఈ విగ్రహం విశిష్టత ఏమిటంటే అమ్మవారు తన ఎడమ భుజంపై శివలింగాన్ని ధరించి ఉండడం. అమ్మవారి విగ్రహ సహితంగా ఉండే శివలింగం అత్యంత అరుదైన స్వరూపం. ఇలాంటి బగళాముఖీ ఆలయాలు చాలా అరుదుగా మాత్రమే ఉంటాయి.అమ్మవారి ఆలయ నిర్మాణం ప్రముఖ శ్రీవిద్య ఉపాసకులైన రాఘవ నారాయణ శాస్త్రిగారికి బగళాముఖీ అమ్మవారు స్వప్నంలో సాక్షాత్కరించి తనకు ఆలయాన్ని, ప్రాకారాన్ని నిర్మించమని కోరిందంట! అప్పుడు శాస్త్రిగారు ఇతర గ్రామస్థులతో కలిసి విరాళాలు సేకరించి అమ్మవారికి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. శాస్త్రిగారు శివైక్యం చెందినప్పుడు ఆయన చితా ధూమంలో పంచరంగుల్లో స్వర్ణాభరణ భూషితురాలైన బగళాముఖీ అమ్మవారు సాక్షాత్కరించి అందరినీ ఆశ్చర్యపరచింది. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. పత్రికలు ఈ ఫోటోను కూడా ప్రచురించాయి. ఈనాటికి పాత దినపత్రికల ప్రతులు దొరికితే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చు.భూమిలో దొరికిన అమూల్యమైన నగలుఅమ్మవారి ఆలయానికి ముఖ మండపం నిర్మాణం పునాదుల కోసం తవ్వుతుండగా ఏనాడో, ఏ రాజులో చేయించిన అమూల్యమైన ప్రాచీన సువర్ణ ఆభరణాలు దొరికాయి. ఈ ఆభరణాలను అమ్మవారి విగ్రహానికి అలంకరించగా అవి సరిగ్గా సరిపోవడం మరో అద్భుతం.దర్శనఫలంబగళాముఖీ అమ్మవారి దర్శనం వల్ల గ్రహ దోషాలు తొలగుతాయని, వివాహాది శుభకార్యాలకు ఆటంకాలు లేకుండా జరుగుతాయని విశ్వాసం.ఎలా చేరుకోవాలి? బాపట్ల రేపల్లె మార్గమధ్యంలో ఉన్న ఈ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి చేరుకోవడానికి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లా కేంద్రం నుంచి బస్సులు అందుబాటులో ఉన్నాయి. మనం కూడా బగళాముఖీ అమ్మవారిని దర్శించి సకల శుభాలు ఎప్నంలో సాక్షాత్కరించి తనకు ఆలయాన్ని, ప్రాకారాన్ని నిర్మించమని కోరిందంట! అప్పుడు శాస్త్రిగారు ఇతర గ్రామస్థులతో కలిసి విరాళాలు సేకరించి అమ్మవారికి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. శాస్త్రిగారు శివైక్యం చెందినప్పుడు ఆయన చితా ధూమంలో పంచరంగుల్లో అమ్మవారు సాక్షాత్కరించి అందరినీ ఆశ్చర్యపరచింది. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. పత్రికలు ఈ ఫోటోను కూడా ప్రచురించాయి. ఈనాటికి పాత దినపత్రికల ప్రతులు దొరికితే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చు.భూమిలో దొరికిన అమూల్యమైన నగలుఅమ్మవారి ఆలయానికి ముఖ మండపం నిర్మాణం పునాదుల కోసం తవ్వుతుండగాందుదాం.ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపో వచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.

# వికెట్ కోసం తల్లడిల్లిన శ్రీలంక..



గాలె ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో మొదలైన తొలి టెస్టు మొదటి రోజు భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా మూడు సెషన్లలోనూ శ్రీలంక బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రోజు ముగిసే సమయానికి భారత జట్టు 73 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసి అత్యంత పటిష్ట స్థితిలో నిలిచింది. కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్ మైదానంలో చూపించిన పట్టుదల లంక బౌలర్లను తీవ్రంగా దెబ్బతీసింది.యశస్వి రనౌట్.. పడిక్కల్ చారిత్రాత్మక సెంచరీటాస్ గెలిచి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టుకు ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ఐతే 47 పరుగుల వద్ద యశస్వి జైస్వాల్ 32 పరుగులు చేసి దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో స్థానంలో క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ బాధ్యతాయుతంగా ఆడాడు. లంక బౌలర్లపై విరుచుకుపడుతూ అద్భుత శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి పడిక్కల్ 131 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆగం101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ స్ట 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంతర్జాతీయ టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారతీయ బ్యాటర్‌గా ఆయన చరిత్ర సృష్టించాడు.కేఎల్ రాహుల్ సూపర్‌ఫామ్మరోవైపు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ 77 పరుగులతో ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. పడిక్కల్‌తో కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఐతే జట్టు స్కోరు 197 పరుగుల వద్ద ఉన్నప్పుడు తీవ్రమైన కండరాల పట్టివేత కారణంగా రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 16 పరుగులు చేసి ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆట ముగిసే సమయానికి రిషభ్ పంత్ 27 పరుగులతో పడిక్కల్ కాంబినేషన్‌లో క్రీజులో ఉన్నాడు.తొలి రోజు మూడు సెషన్లలోనూ భారత బ్యాటర్లు పరుగుల వర్షం కురిపించారు. మొదటి సెషన్‌లో 27 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ దక్కించుకోలేకపోయాడు. ప్రభాత్ జయసూర్య 24 ఓవర్లలో 77 పరుగులిచ్చి గిల్ వికెట్ మాత్రమే తీసుకోలిగాడు. మొదటి రోజు లభించిన ఈ అద్భుత ఆరంభంతో టీమిండియా మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. రెండో రోజు పడిక్కల్, పంత్ ఇదే ఊపును కొనసాగిస్తే శ్రీలంక ముందు భారీ స్కోరు ఖాయంగా కనిపిస్తోంది.


# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై బీసీసీఐ బిగ్ అప్‌డేట్



ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో విమర్శకుల నోళ్లు మూయించారు. ఆ ఇన్నింగ్స్ తర్వాత కూడా 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆయన ఆడతారా లేదా అనే చర్చలు ఆగడం లేదు. హిట్ మ్యాన్ మళ్లీ మైదానంలో ఆడుతూ కనిపిస్తారా అనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. అయితే సెప్టెంబర్ 2026లో వెస్టిండీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు రోహిత్‌ను ఎంపిక చేయనున్నట్లు సమాచారం రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు.మరో అవకాశం వెనుక అసలు వ్యూహంరోహిత్ శర్మ భవిష్యత్తుపై చీఫ్ సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆయనను జట్టు నుంచి తప్పించే కంటే తన సత్తా నిరూపించుకోవడానికి మరో అవకాశం ఇవ్వడమే సరైనదని నిర్ణయించారు. 2027 వరల్డ్ కప్ దృష్ట్యా వెస్టిండీస్ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన అత్యంత కీలకం కానుంది. ఆయన అనుభవం, అక్రమణ శైలి బ్యాటింగ్ జట్టు విజయాలకు ఎంతగానో ఉపయోగపడతాయని యాజమాన్యం భావిస్తోంది.రిటైర్మెంట్ పుకార్లకు చెక్ పెట్టిన సెంచరీఇంగ్లాండ్ పర్యటన సమయంలో రోహిత్ వన్డేలకు వీడ్కోలు చెప్తారనే వార్తలు పెద్ద ఎత్తున వినిపించాయి. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం కోసం ఆయనను పక్కన పెడతారని, లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్ ఆయనకు చివరి వన్డే కావచ్చునని ప్రచారం జరిగింది. అలాంటి ప్రచారాలకు బ్యాట్‌తోనే సమాధానమిచ్చిన రోహి త్, క్లిష్ట సమయంలో సంచలన సెంచరీ సాధించి పెద్ద మ్యాచ్‌లలో తన ప్రాధాన్యత ఏంటో స్పష్టం చేశారు.ప్రతి సిరీస్ ఒక పరీక్షేసెలెక్టర్ల ఆలోచనలు ఎలా ఉన్నా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా రోహిత్‌కు సపోర్టుగా నిలిచినట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్నంతవరకు జట్టులోనే కొనసాగుతారని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ప్రతి సిరీస్‌లో రోహిత్ ఫామ్‌ను నిశితంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ హిట్ మ్యాన్ కెరీర్‌కు ఎంతో ముఖ్యమైనదిగా మారనుంది.

# వడ్రా నువ్వు.. మా కపిల్ దేవ్ ఆల్ టైమ్ రికార్డునే బద్దలుకొట్టావ్‌గా!





ఆస్ట్రేలియాకు చెందిన నిప్పులు చెరిగే బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆటలో బంగ్లాదేశ్ బ్యాటర్ లిటన్ దాస్ వికెట్ తీయడం ద్వారా తన ఖాతాలో 435వ టెస్ట్ వికెట్‌ను జమ చేసుకున్నాడు. దీనితో భారత మాజీ కెప్టెన్, 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్ (434 వికెట్లు) రికార్డును అధిగమించి చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. 11వ స్థానానికి ఎగబాకిన ఆసీస్ స్పీడ్‌స్టర్టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 12వ స్థానంలో ఉన్న స్టార్క్, కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టి 11వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కపిల్ దేవ్ సమంగా నిలిచిన ఆసీస్ పేసర్, రెండో రోజు తొలి సెషన్ లోనే ఈ ఘనత సాధించాడు. శ్రీలంక దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. డాలే స్టేన్ రికార్డ్‌పై స్టార్క్ కన్నుకపిల్ దేవ్‌ను దాటేసిన స్టార్క్ తదుపరి లక్ష్యం సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం డాలే స్టేన్ రికార్డే. స్టేన్ తన టెస్ట్ కెరీర్‌లో 439 వికెట్లతో ప్రపంచంలోనే 10వ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచారు. ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి స్టార్క్‌కు కేవలం 5 వికెట్లు మాత్రమే అవసరం. ప్రస్తుతం స్టార్క్ ఉన్న సూపర్ ఫామ్ చూస్తుంటే ఈ సిరీస్‌లోనే స్టేన్‌ను అధిగమించి టాప్ 10లోకి అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆల్‌టైమ్ టెస్ట్ వికెట్ల వేటగాళ్లుప్పంచ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 15 బౌలర్లలో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ అండర్సన్ (704), మన అనిల్ కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), నాథన్ లియోన్ (568), గ్లెన్ మెక్‌గ్రాత్ (563), రవిచంద్రన్ అశ్విన్ (537), కోర్ట్నీ వాల్ష్ (519), డాలే స్టేన్ (439) ఉన్నారు. వీరి సరసన ఇప్పుడు స్టార్క్ చేరడం అతని నిలకడైన టాలెంటుకు నిదర్శనం.

# మీరు క్రెడిట్ కార్డ్ ఉపయోగిస్తున్నారా? స్టేట్‌మెంట్ తేదీకి, చెల్లింపు తేదీకి మధ్య ఉన్న తేడా ఏంటి? ఒక్క తప్పుతో భారీ నష్టం!




క్రెడిట్ కార్డ్ ఉపయోగించే వారికి రెండూ చాలా ముఖ్యమైన తేదీలు. అయితే ఈ రెండు ఒకటేనని చాలామంది భావిస్తుంటారు. వాస్తవానికి వీటి మధ్య స్పష్టమైన తేడా ఉంది. ఈ తేడాను తెలుసుకోవడం ద్వారా వడ్డీ, ఆలస్య రుసుములు వంటి అదనపు ఖర్చులను నివారించవచ్చు.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు ఎప్పుడు తయారవుతుందో తెలిపే తేదీ.

ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో తెలిపే చివరి తేదీ.

అంటే బిల్లు తయారయ్యే తేదీ అయితే, ఆ బిల్లుకు చెల్లింపు చేయాల్సిన గడువు. ఈ రెండు తేదీల మధ్య ఉన్న సమయం బిల్లును పరిశీలించడానికి, ఖర్చులను చెక్ చేసుకోవడానికి, చెల్లింపుకు డబ్బును సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.పెద్ద కొనుగోళ్లకు కూడా ఉపయోగపడుతుంది:మీ కార్డ్ఎప్పుడు వస్తుందో తెలుసుకోవడంవల్ల పెద్ద కొనుగోళ్లను ప్లాన్ చేసుకోవచ్చు. సాధారణంగా స్టేట్‌మెంట్ తయారైన వెంటనే చేసే కొనుగోలు తదుపరి బిల్లింగ్ సైకిల్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతో ఆ ఖర్చును చెల్లించడానికి ఎక్కువ సమయం లభించవచ్చు. అయితే ప్రతి బ్యాంకు, క్రెడిట్ కార్డ్ జారీ సంస్థకు బిల్లింగ్ సైకిల్, చెల్లింపు నిబంధనలు వేర్వేరుగా ఉండవచ్చు. అందుకే మీ కార్డ్ స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన తేదీలు, షరతులను తప్పనిసరిగా పరిశీలించాలి.పేమెంట్ డ్యూ డేట్ ఎందుకు చాలా ముఖ్యం?రెండు తేదీలను గమనించడం అవసరమే అయినప్పటికీ, ఙఖ్వకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. గడువు తేదీలోపు మొత్తం బకాయిని చెల్లించకపోతే వడ్డీ, లేట్ పేమెంట్ ఛార్జీలు పెరగవచ్చు. కేవలంచెల్లించి మిగిలిన మొత్తాన్ని బకాయిగా ఉంచితే, ఆ మొత్తంపై వడ్డీ భారం పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించడం మంచిదిక్రెడిట్ కార్డ్ బిల్లును ఎలా నిర్వహించాలి? ముందుగా మీ తెలుసుకోండి.

ప్రతి నెల బిల్లులో ఏ లావాదేవీలు ఉన్నాయో పరిశీలించండి.

ను క్యాలెండర్ లేదా రిమైండర్‌లో పెట్టుకోండి.

వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించండి.

పెద్ద కొనుగోళ్లు చేసే ముందు మీ బిల్లింగ్ సైకిల్‌ను అర్థం చేసుకోండి.

మొత్తానికి.. మీ బిల్లు ఎప్పుడు తయారవుతుందో చెబుతుంది. ఙఖ్వ మాత్రం ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో చెబుతుంది. ఈ రెండు తేదీలను సరిగ్గా అర్థం చేసుకుని క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగిస్తే అనవసరమైన వడ్డీ, లేట్ ఫీజులు వంటి ఖర్చులను తగ్గించుకోవచ్చు.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటింట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జారాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు. నెలకు రూ.50 వేల వరకు సంపాదించవచ్చు.

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?



ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్రాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్ఆర్ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంద్రా పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖవ్రా ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ం సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.

